


# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం









సంపుటి : 3 | సంచిక : 248 | మే 5 మంగళవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


## ప్రాణాలతో ఆటలు..!

# నిషేధిత మత్తు పధార్దాలతో కల్తీ కల్లు తయారీ

## పెరుగుతున్న కల్తీ కల్లు బాధితులు

## పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు




### నిషేధిత పదార్థాలలతో కల్తీ కల్లు తయారీ

- అల్ప్రాజోలమ్, క్లోరాల్ హైడ్రేట్, దయాజపామ్, నిద్రమాత్రలు, యూరియా, వైటనర్, ఈస్ట్ వంటి నిషేధిత పదార్థాలు కలిపి కృత్రిమ కల్లు తయారీ
- ఈ కల్లు సేవించడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు

### ప్రజలకు ఇబ్బందులు

- ప్రధాన రహదారుల పక్కనే కల్లు దుకాణాలు
- పాదచారులు, వాహనదారులకు తీవ్ర అసౌకర్యం
- మత్తులో తిరుగుతున్న వారివల్ల మహిళలకు భయం, ఇబ్బందులు
- ఆసుపత్రులు, దేవాలయాల సమీపంలో కూడా కల్లు దుకాణాలు

### పెరుగుతున్న కల్తీ కల్లు బాధితులు

- మెపాల్, జక్రానపల్లి, వర్ని తదితర మండలాల్లో బాధితుల సంఖ్య ఎక్కువ
- రోజురోజుకు పెరుగుతున్న అనారోగ్యాలు
- పేద ప్రజల ఆర్థిక పరిస్థితిని ఆసరాగా చేసుకుని వ్యాపారుల దందా

### అధికారుల నిర్లక్ష్యం

- జిల్లా కేంద్రంలోనే ఎక్సైజ్ అధికారులు ఉండినా చర్యలు లేని పరిస్థితి
- కల్తీ కల్లు దందాపై తాత్కాలిక దాడులే తప్ప, కఠిన చర్యలు లేవు
- స్థానిక వ్యాపారులతో కుమ్మక్కై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు

**ప్రజల ఆరోగ్యం కోసం ఎక్సైజ్ శాఖ వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి**

**కల్తీ కల్లు తాగడం జీవితానికి ప్రమాదం**

**మన దునియా,ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా:మే 04**

జిల్లాలో కల్తీకల్లు విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. కొందరు కల్లు వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా స్వచ్ఛమైన కల్లుకు బదు లు వివిధ రకాల ప్రాణాంతక మత్తు పదార్థాలను కలుపుతూ కృత్రి మ కల్లును తయారు చేస్తూ.. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడు తున్నారు. జిల్లాల్లో కల్తీ కల్లు వ్యాపారం జోరుగా కొనసాగుతున్నా.. ఎక్సైజ్ అధికారులు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నారే తప్ప కఠిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నా యి. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు చేసి కల్లు దుకా ణాలపై ఎప్పటికప్పుడు దాడులు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవ సరం ఎంతైనా ఉంది.

కల్తీ కల్లు జోరు

ఉమ్మడి ,నిజామాబాద్ జిల్లా: జిల్లా కేంద్రమైన పట్టణం విచ్చలవిడిగా కల్లు దుకాణాలు నడు స్తున్నాయి. ప్రధాన రోడ్లను ఆనుకొని దుకాణా లను ఏర్పాటు చేయడంతో పాటు పబ్లిక్ స్థలా ల్లో ఇష్టానుసారంగా కల్లు దుకాణాలను ఏర్పాటు చేయడంతో

## కేరళలో కాంగ్రెస్ గెలుపు వెనుక రేవంత్ రెడ్డి పాత్ర: తెలంగాణ కాంగ్రెస్ నేత

**కాంగ్రెస్ గెలుపు వెనుక రేవంత్ రెడ్డి వ్యూహాలు ఉన్నాయన్న అద్దంకి దయాకర్**

**కేరళ అభివృద్ధిపై విజయన్‌ను నిలదీసినట్లు వెల్లడి**

**తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేశారని వెల్లడి**

కేరళలో కాంగ్రెస్ పార్టీ విజయం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహాలు ఉన్నాయని తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఘన విజయం సాధించింది. మొత్తం 140 అసెంబ్లీ స్థానాలున్న కేరళలో ప్రభుత్వం ఏర్పాటుకు 71 సీట్లు అవసరం కాగా, యూడీఎఫ్ కూటమి 100కి పైగా స్థానాల్లో గెలుపొందింది. (మిగతా 2వ పేజీలో..)



## తమిళనాడు ఓటర్లకు మోదీ కృతజ్ఞతలు.. విజయ్ పార్టీకి ప్రత్యేక అభినందనలు

**తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏకు మద్దతిచ్చిన ప్రజలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు**

**తొలి ఎన్నికల్లోనే టీవీకే అద్భుత ప్రదర్శన కనబరిచిందని ప్రశంస**

**తమిళనాడు అభివృద్ధి, సంక్షేమానికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని హామీ**

2



## తమిళనాడులో విజయ్ గెలుపుపై స్పందించిన కవిత

**రాజకీయ చరిత్రను తిరగరాసేందుకు కొత్త శక్తులు అవసరమన్న కవిత**

**ఈ విషయాన్ని తమిళ ప్రజలు నిరూపించారన్న కవిత**

**ఈ దేశానికి తమిళ ప్రజలు ఒక సంకేతం పంపించారని వ్యాఖ్య**

2



## ఏపీ ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్.. సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

**ఏపీ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్లుగా నిలపాలన్న సీఎం చంద్రబాబు**

**పారిశ్రామిక క్లస్టర్లకు రోడ్డు, రైల్, పోర్టు కనెక్టివిటీ తప్పనిసరి**

**రవాణా వ్యయం తగ్గింపు అత్యంత కీలకమని స్పష్టీకరణ**

**పరిశ్రమలు, మౌలిక వసతులు, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి**

**ప్రతి జిల్లాలో మెగా ఇండస్ట్రియల్ పార్క్.. యువతకు ఉపాధి కల్పన**

ఆంధ్రప్రదేశ్‌లో తయారయ్యే స్థానిక ఉత్పత్తులను ప్రపంచ స్థాయి బ్రాండ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా (మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## కేరళలో కాంగ్రెస్ గెలుపు వెనుక రేవంత్ రెడ్డి పాత్ర: తెలంగాణ కాంగ్రెస్ నేత

(మొదటి పేజీ తరువాయి)

మరోవైపు, అధికార ఎల్డీఎఫ్ కూటమి ఇప్పటిదాకా 33 స్థానాల్లో గెలుపొందింది. కేరళ ఫలితాలపై అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, యూడీఎఫ్ విజయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రియాశీలకంగా వ్యవహరించారని అన్నారు. కేరళ ముఖ్యమంత్రి విజయన్‌పై రేవంత్ రెడ్డి నేరుగా విమర్శలు చేశారని గుర్తు చేశారు. కేరళ అభివృద్ధిపై విజయన్‌ను నిలదీయడంతో పాటు లేఖలు కూడా రాశారని గుర్తు చేశారు. అదే సమయంలో తెలంగాణలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కేరళ ప్రచారంలో ముఖ్యమంత్రి వివరించారని గుర్తు చేశారు.

## తమిళనాడులో విజయ్ గెలుపుపై స్పందించిన కవిత

(మొదటి పేజీ తరువాయి)

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధినేత్రి కవిత స్పందించారు. భ్రష్టుపట్టిపోయిన ఈ రాజకీయ చరిత్రను తిరగ రాయడానికి కొత్త రాజకీయ శక్తులు అవసరమని తమిళ ప్రజలు నిరూపించారని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' వేదికగా స్పందించారు."ఉన్న వాళ్లతో విసిగిపోయాం. అధికార దాహార్తులతో వేసారిపోయాం. భ్రష్టుపట్టిపోయిన ఈ రాజకీయ చరిత్రను తిరగ రాయడానికి 'కొత్త రాజకీయ శక్తులు' అవసరమని దేశానికి తమిళ ప్రజలు ఒక సంకేతం పంపారు" అని ట్వీట్ చేశారు. కవిత కూడా పది రోజుల క్రితం తన కొత్త పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొత్త రాజకీయ శక్తుల అవసరాన్ని ప్రజలు గుర్తించారని అభిప్రాయపడ్డారు.సాయంత్రం 4.30 గంటల సమయానికి టీవీకే పార్టీ 24 స్థానాల్లో నెగ్గి, 82 చోట్ల ఆధిక్యంలో ఉంది. అధికార డీఎంకే 13 స్థానాల్లో నెగ్గి, 58 సీట్లలో ముందంజలో ఉంది. అన్నాడీఎంకే 10 సీట్లు గెలుచుకుని, 46 స్థానాల్లో ఆధిక్యంలో నిలిచింది.

## తమిళనాడు ఓటర్లకు మోదీ కృతజ్ఞతలు.. విజయ్ పార్టీకి ప్రత్యేక అభినందనలు

2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ఎన్నికల్లో తమ నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీయే)కు మద్దతుగా నిలిచిన తమిళనాడు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో, తొలిసారి ఎన్నికల బరిలో నిలిచి సత్తా చాటిన నటుడు విజయ్, ఆయన పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే)కు అభినందనలు తెలియజేశారు.ఫలితాల వెల్లడి అనంతరం సోమవారం సోషల్ మీడియా వేదికగా మోదీ ఒక సందేశం పోస్ట్ చేశారు. "తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏకు మద్దతు పలికిన ఓటర్లకు నా కృతజ్ఞతలు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో, వారి జీవితాలను మెరుగుపరచడంలో మేము ఎల్లప్పుడూ ముందుంటాం" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.తమిళనాడు రాజకీయాల్లో దశాబ్దాలుగా ద్రవిడ పార్టీల ఆధిపత్యం కొనసాగుతున్న తరుణంలో, టీవీకే అరంగేట్రంతోనే కీలక శక్తిగా అవతరించింది. ఈ నేపథ్యంలో విజయ్ పార్టీ ప్రదర్శనను ప్రధాని అభినందించడం ప్రాధాన్యత సంతరించుకుంది. "టీవీకే అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. వారికి నా అభినందనలు" అని మోదీ తన సందేశంలో జోడించారు. తమిళనాడు అభివృద్ధికి, అక్కడి ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల వృద్ధి, ఆర్థిక ప్రగతి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలకు మరింత మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. "తమిళనాడు పురోగతికి, ప్రజల శ్రేయస్సుకు కేంద్రం అన్ని విధాలా సహకరిస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో టీవీకే రూపంలో ఒక కొత్త రాజకీయ శక్తి ఎదుగుతున్న తరుణంలో, తమిళనాడుతో రాజకీయంగా, అభివృద్ధి పరంగా మరింత బలమైన సంబంధాన్ని కొనసాగించాలన్న ఎన్డీఏ ఉద్దేశాన్ని ప్రధాని సందేశం స్పష్టం చేస్తోంది.


## కంగ్రాచ్యులేషన్స్ విజయ్: ఏపీ మంత్రి నారా లోకేశ్

**తమిళనాడు ఎన్నికల్లో విజయం దిశగా టీవీకే**

**నటుడు విజయ్‌కు అభినందనలు తెలిపిన నారా లోకేశ్**

**విజయ్ ఎన్నికల అరంగేట్రం అద్భుతమని ప్రశంస**

**ప్రజల అంచనాలకు అనుగుణంగా బాధ్యతతో పనిచేయాలని ఆకాంక్ష**



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం దిశగా దూసుకుపోతూ, రాజకీయ అరంగేట్రంలో సత్తా చాటిన నటుడు విజయ్‌కు ఆంధ్రప్రదేశ్ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. విజయ్ ఎన్నికల ప్రస్థానం అద్భుతంగా మొదలైందని ఆయన ప్రశంసించారు.ఈ సందర్భంగా లోకేశ్ స్పందిస్తూ, "తమిళనాడులో విజయ్ పార్టీ (టీవీకే) నమోదు చేస్తున్న అద్భుతమైన ఎన్నికల విజయాల పట్ల నా అభినందనలు. ఈ ఫలితాలు రాష్ట్ర ప్రజల మారుతున్న ఆకాంక్షలకు అద్దం పడుతున్నాయి. విజయ్ ఘనత తమిళనాడు రాజకీయ యవనికపై ఒక కొత్త కోణాన్ని ఆవిష్కరించింది" అని పేర్కొన్నారు.ప్రజా జీవితంలోకి అడుగుపెడుతున్న విజయ్‌కు శుభం కలగాలని లోకేశ్ ఆకాంక్షించారు. "ప్రజల అంచనాలను అందుకుంటూ, బాధ్యతతో, అంకితభావంతో విజయ్ పనిచేస్తారని ఆశిస్తున్నాను" అని లోకేశ్ తన సందేశంలో వివరించారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు.

# తయారవుతున్న నిషేధిత మత్తు పదార్థాలతో పెరిగిపోతున్న కల్తీ కల్లు బాధితులు

(మొదటి పేజీ తరువాయి)

దారిన పోయే పాదచారులతో పాటు వాహనదారులు కల్లు ప్రియుల వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. కొంతమంది కల్తీ కల్లు తాగి రోడ్లపై ఊగుతూ నడుస్తుండడం తో వాహనదారులతో పాటు మహిళలు అసౌక ర్యానికి గురవుతున్నారు. వెళ్లే ప్రధాన దారి రోడ్డు పక్కనే కల్లుదు కాణం ఉండగా దీనికి అనుకొని ఆస్పత్రి సైతం ఉంది. అలాగే,నిజామాబాద్, జిల్లా కామారెడ్డి, జిల్లా కలెక్టరేట్ వెళ్లే మరో దారి అ యిన పాత బస్టాండ్ నుంచి వెళ్లే రోడ్డుకు ఆను కొని పంచముఖి హనుమాన్ ఆలయం వెనకా మరొకల్లు దుకాణం ఉంది. మోపాల్, మండలం తాడెం .చౌరస్తా సమీపంలో రోడ్డుపక్కనే కల్లు దుకాణం ఉంది. ఇలా ప్రధాన రోడ్ల పక్కనే కల్లు దుకాణా లు ఉండటంతో నిత్యం రాకపోకల తో పాటు బస్సుల కోసం వేచి చూసే మహిళలు పోకిరీల బారిన పడి ఇబ్బందులకు గురవుతు న్నారు. అయినా ఇవేవీ ఇబ్బందులు ఎక్సైజ్ శాఖకు కనిపించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

నిషేధిత మత్తు పదార్థాలతో కల్లు తయారీ

ఈత లేదా తాటి చెట్ల నుంచి తీసిన నాణ్యమైన కల్లును విక్రయించాల్సి ఉండగా అవేమీ పట్టిం చుకోకుండా నిషేధిత మత్తుపదార్థాలతో కృత్రి మ కల్లును తయారుచేసి సీసాల్లో నింపి యథే చ్ఛగా విక్రయిస్తున్నా ఎక్సైజ్ శాఖ అధికారులకు కనిపించడం లేదనే తిరోపణలు ఉన్నా యి. నిషేధిత మత్తు పదార్థాలైన అల్ప్రాజోలం, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్ లతోపాటు నిద్ర మాత్రలు, యూరియా, వైట్నర్, ఈస్ట్ లాంటి తదితర పేస్టు లను కలిపి కృత్రిమ, కల్తీ కల్లును తయారు చే స్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ కల్లును సేవించిన ప్రజలు పలు రకాల అనారోగ్యాలకు గురవుతున్నప్పటికీ వీరి ఆరోగ్యం పై స్పందించే నాథుడే కరువయ్యాడు.

పెరుగుతున్న కల్తీ కల్లు బాధితులు

నిజామాబాద్ జిల్లా మోపాల్, జక్రాన్ పల్లి, వర్ని, మండలంలోని వివిధ గ్రామాల్లో విచ్చలవిడిగా

వివిధ రకాల నిషేధిత పదార్థాలు, మిశ్రమాలతో తయారుచేసిన కల్తీ, కృత్రిమ కల్లును తాగిన ప్రజలు పలు రకాల అనారోగ్యాలకు గురవుతు న్నారు. అనారోగ్యాలకు గురవుతున్న వీరి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నప్పటికీ వీరి ఆరో గ్యాలపై ఏ అధికారికి పట్టింపు లేదనే ఆరోప ణలు వస్తున్నాయి. పొద్దంతా కాయ కష్టం చేసుకుని సాయంత్రం కాగానే కాస్త ఉపశమనం కోసం మద్యం కొనుక్కుని తాగే ఆర్థిక స్తోమత లేని పేద ప్రజలే కల్లును సేవిస్తుండడంతో వీరి ఆర్థిక పరిస్థితిని ఆసరాగా చేసుకున్న కల్లు వ్యాపారులు ఇష్టానుసారంగా నిషేధిత మత్తుప దార్థాలతో వారిని అనారోగ్యాలకు గురి చేస్తున్నారు.

అధికారులు మత్తు వీడరా....

జిల్లా కేంద్రంలో యథేచ్ఛగా నిషేధిత మత్తు పదార్థాలతో తయారుచేసిన కృత్రిమ కల్తీకల్లును విక్రయిస్తున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులకు కనిపించకపోవడం పట్ల పలు ఆరోపణలు విని పిస్తున్నాయి. జిల్లా కేంద్రంలోనే ఎక్సైజ్ ఎస్సై, సీఐ, సూపరింటెండెంట్ స్థాయి అధికారులు ఉన్నారు. కల్తీ కల్లు దందా జోరుగా జరుగు తున్నా వీరి దృష్టికి రాకపోవడం పట్ల పలు అను మానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎడపల్లి జాన్కంపేట్, నవీపేట్ రెంజల్, మండలాల్లో జోరుగా కల్తీకల్లు బారినపడి. కల్తీ కళ్ళు నివారించాలని స్థానికులు కోరుతున్నారు. స్థానిక కల్లు వ్యాపారులతో కుమ్మక్కు కావడం వల్లనే ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా నడు స్తుందనే ఆరోపణలు వస్తున్నాయి.

# ఏపీ ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్.. సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్పత్తుల నాణ్యతను పెంచడంతో పాటు, వాటికి ప్రపంచ మార్కెట్ కల్పించేందుకు అవసరమైన పటిష్ఠమైన ప్రణాళికలతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఏపీ సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో 'ప్రొడక్ట్ పర్ఫెక్షన్ క్లస్టర్ల' ఏర్పాటుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఈ క్లస్టర్లు చోదకశక్తులుగా మారాలని ఆకాంక్షించారు.పారిశ్రామిక క్లస్టర్లకు సమగ్రమైన లాజిస్టిక్స్ కనెక్టివిటీని అందించడం అత్యంత కీలకమని సీఎం నొక్కిచెప్పారు. ఉత్పత్తుల తయారీ కేంద్రాలకు రోడ్డు, రైలు, పోర్టు మార్గాలను అనుసంధానం చేయడం ద్వారా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. రవాణా వ్యయం తగ్గితేనే ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్‌లో పోటీతత్వం పెరుగుతుందని, అంతిమంగా పరిశ్రమలకు, రాష్ట్రానికి ప్రయోజనం చేకూరుతుందని ఆయన వివరించారు. ఈ క్లస్టర్లకు నీరు, విద్యుత్, కోల్డ్ చైన్, వేర్ హౌసింగ్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా లాజిస్టిక్స్ ఇంటిగ్రేషన్ మ్యాపింగ్ జరగాలని సూచించారు.సమీక్షలో భాగంగా విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లలో అభివృద్ధి చేయనున్న పారిశ్రామిక క్లస్టర్లపై విస్తృతంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వ 'భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన' (భవ్య) పథకం కింద చేపట్టనున్న పారిశ్రామిక, కెమికల్ పార్కుల అభివృద్ధిపై సీఎం అధికారులతో చర్చించారు. 2026-27 నాటికి ఏర్పాటు కానున్న రేర్ ఎర్త్ మినరల్ పార్క్, ఈస్ట్ కోస్ట్ ఇండస్ట్రియల్ కారిడార్, కంటైనర్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్‌తో పాటు 175 ఎంఎస్ఎంఈ పార్కులను క్లస్టర్ల వారీగా అభివృద్ధి చేసే అంశంపై ప్రణాళికలను పరిశీలించారు.పారిశ్రామిక అభివృద్ధి ఫలాలు గ్రామీణ ప్రాంతాలకు, రైతులకు కూడా అందాలని సీఎం ఆకాంక్షించారు. పారిశ్రామిక క్లస్టర్లలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను భాగస్వామ్యం చేయడం ద్వారా రైతులు పండించిన పంటలకు మంచి ధర లభించేలా చూడాలన్నారు. 'పరిశ్రమలు-మౌలిక సదుపాయాలు-పర్యాటకం' అనే త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగాలని నిర్దేశించారు. ప్రతి జిల్లాలో ఒక మెగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసి స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.పరిశ్రమల ఏర్పాటుతో పాటు వాటికి అనుబంధంగా ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేయాలని చంద్రబాబు సూచించారు. 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్' కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించి, ఏపీని అగ్రస్థానంలో నిలపాలని దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా యువతలో నైపుణ్యాభివృద్ధి జరగాలని, ఇందుకోసం యూనివర్సిటీల్లో హైబ్రీడ్ విధానంలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టే ఆలోచన చేయాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, పరిశ్రమలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, అటవీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విజయ్ పార్టీ తరపున మరో సంచలనం.... ఆటో డ్రైవర్ ధాము గెలిచాడు.. ఐదుసార్లు ఎమ్మెల్యే కుదేల్!

**రాయపురం నియోజకవర్గంలో టీవీకే అభ్యర్థి విజయ్ ధాము ఘన విజయం**


**డీఎంకే, అన్నాడీఎంకే అభ్యర్థులను ఓడించిన ఆటో డ్రైవర్**

**ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జయకుమార్‌కు మూడో స్థానం**

**నటుడు విజయ్ పార్టీ టీవీకే తరపున బరిలోకి దిగిన ధాము**

**రాష్ట్రవ్యాప్తంగా వందకు పైగా స్థానాల్లో టీవీకే ఆధిక్యం**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని సంచలనం నమోదైంది. చెన్నైకి చెందిన ఓ సాధారణ ఆటో డ్రైవర్, నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగం (టీవీకే) అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించారు. రాయపురం నియోజకవర్గంలో బరిలోకి దిగిన కె. విజయ్ ధాము, అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకేకు చెందిన బలమైన నేతలను ఓడించి అందరినీ ఆశ్చర్యపరిచారు. నేటి ఓట్ల లెక్కింపులో ఈ అనూహ్య ఫలితం వెల్లడైంది.విజయ్ ధాము మొత్తం 59,091 ఓట్లు సాధించి, తన సమీప ప్రత్యర్థిపై 14,249 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. డీఎంకే అభ్యర్థి సుబైర్ ఖాన్ రెండో స్థానంలో నిలవగా, అన్నాడీఎంకే సీనియర్ నేత, ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన డి. జయకుమార్‌కు ఘోర పరాభవం ఎదురైంది. ఆయన కేవలం 18,000 ఓట్లకే పరిమితమై మూడో స్థానంతో సరిపెట్టుకున్నారు."మేము కొత్త ముఖాలం కావచ్చు, కానీ ఏళ్లుగా ఫ్యాన్ క్లబ్‌ల ద్వారా క్షేత్రస్థాయిలో



ప్రజలకు సేవ చేస్తున్నాం... నేను సామాన్యుడినే కానీ మీ ప్రతినిధిని" అని విజయ్ ధాము ప్రచారం సాగించారు. ముఖ్యంగా తీరప్రాంత నియోజకవర్గం కావడంతో మత్స్యకారుల సమస్యలు, ఆధునిక వసతులపై దృష్టి సారించడం ఆయనకు కలిసివచ్చింది.రాయపురం నియోజకవర్గం 1991 నుంచి జయకుమార్‌కు కంచుకోటగా ఉంది. అలాంటి చోట టీవీకే గెలవడం అన్నాడీఎంకేకు పెద్ద షాక్‌గా మారింది. ఈ గెలుపుతో నటుడు విజయ్ ప్రభావం, టీవీకే క్షేత్రస్థాయి వ్యూహాలు ఎంత బలంగా ఉన్నాయో స్పష్టమైంది. ఒక ఆటో స్టాండ్ నుంచి అసెంబ్లీకి విజయ్ ధాము ప్రయాణం, తమిళ రాజకీయాల్లో టీవీకే సృష్టించిన సంచలనానికి ప్రతీకగా నిలుస్తోంది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
మే । మంగళవారం । 5 । 2026



# త్వరలో టీచర్లకు కొత్త నిబంధనలు!

**మన దునియా,హైదరాబాద్:మే 04**

విద్యార్థులకు నిత్యం సమయపాలనతో పాటు...క్రమశిక్షణ నేర్పించవలసిన ఉపాధ్యాయులే పాఠ శాలలకు ఆలస్యంగా వస్తున్నారని, తెలుస్తుంది, అందరూ కాకపోయినా ఇలా కొద్ది మంది మాత్రం ప్రతిరోజు ఆలస్యం గానే విధులకు హాజ రవుతున్నట్లు హాజరు గుణంకాలే చెప్తున్నాయి.. ఉద్యోగుల హాజరు విషయంలో ఇకనుండి సీరియస్‌గా ఉంటామని,పాఠశాల విద్యాశాఖ హెచ్చరించింది. లేట్‌గా వస్తే క్యాజువల్ లీవ్స్, ఆర్జిత సెలవు లకు కోత పెడుతామని స్పష్టంచేసింది. పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్‌లోని ఉద్యోగు లంతా ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ ఎఫ్ఆర్ఎస్,ను నమోదుచేయాలని తాజాగా జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నది. నెలవారీ హాజరు లెక్కింపు విషయం లోఎఫ్ఆర్ఎస్‌ను పరి గణనలోకి తీసుకుంటా మని స్పష్టంచేసింది. ఉద్యోగులకు ఏడాది లో 15 సాధారణ సెలవులు సీఎల్స్, 30 ఆర్జిత సెలవులు ఈఎల్స్, ఉంటాయి. విధులకు ఆలస్యంగా వస్తే ముందుగా క్యా జువల్ లీవులకు కోత పెట్టనున్నారు. అయిపోయాక ఈఎల్స్‌లో కోత పెడుతారు. కార్యాలయ సూపరిం టెండెంట్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు కార్యాలయ ఎస్టాబ్లి ష్మెంట్ విభాగం అధి కారులు ఉద్యోగుల ఎఫ్ఆర్ఎస్ హాజరు, సెలవుల ఖాతాలను నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. హాజరు వివరాలను ప్రతి నెల 20వ తేదీలోపు అకౌం ట్స్ ఆఫీసర్‌కు నివేదిక సమర్పించాలని సూచించారు.




**నిబంధనల వివరాలు...!**

ఉద్యోగులను ఉద యం 10.40గంటల వరకే అనుమతిస్తారు. ఆ సమయంలోపే ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో లాగిన్‌కావాలి. ఉదయం 10.41 గంటల నుంచి ఉద యం 11. 30 గంటల వరకు వచ్చే వారి విషయంలో అత్యంత కఠినంగా ఉంటారు. నెలలో మూడు రోజులు ఇలా లేట్ వస్తే ఒక క్యాజు వల్ లీవ్ (సీఎల్) కింద పరిగ ణిస్తారు. సీఎల్స్‌ను కట్‌చేస్తారు. ఉద్యోగులు సాయం త్రం ఐదు గంటల తర్వాతే కార్యాలయా లు వదిలివెళ్లాలి. సా యంత్రం 4 గంటల్లోపు కార్యాలయం వదిలి వెళ్తే ఒక పూట ఆఫ్‌డే, క్యాజువల్ లీవ్‌గా పరి గణిస్తారు.. సాయంత్రం 4 –5 గంటల మధ్యలో కార్యాలయం వదిలి వెళ్లినా డుమ్మా కిందే పరిగణిస్తారు. ఇలా వరుసగా మూ డు రోజులు ముందు వెళితే ఒక క్యాజువల్ లీవ్ సీఎల్, గా పరిగణి స్తారు. బయట ఏదైనా శాఖపరమైన పని ఉంటే సంబంధిత అధికారి అనుమతి తప్పనిసరి. లేదంటే డుమ్మా కొట్టినట్టుగానే పరిగణించి సెలవులు, లేదంటే జీతం కట్‌చేస్తారు.

**టీచర్లకూ.. ఇదే నిబంధనలు!**

విద్యాశాఖ డైరెక్టరేట్ లో పనిచేసే బోధనేతర సిబ్బందికి ఎఫ్ఆర్ఎస్ హాజరు విషయంలో విద్యాశాఖ తాజాగా ఉత్తర్వులిచ్చింది. అయితే ఇవే నిబంధ నలను టీచర్లకు సైతం వర్తింపజేస్తారనే ప్రచా రం జరుగుతున్నది. రాష్ట్రంలో లక్ష మందికి పైగా టీచర్లు ఉన్నారు. వీరికి సైతం ఎఫ్ఆర్ ఎస్ హాజరును అమలు చేస్తున్నారు. అయితే సెలవులు, జీతానికి కోత పెట్టడం లేదు. కొందరు టీచర్లు అదే పనిగా విధులకు గైర్హాజరవుతున్నారు. ఇటీవలే జోగులాంబ గద్వాల జిల్లాలో 76 మంది టీచర్లకు షోకాజ్ నోటీసులు జారీచేశారు. మిగతా జిల్లాల్లోనూ కొందరికి నోటీసులిచ్చారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఇంత వరకు ఆన్‌డ్యూటీ ఇవ్వలేదు. కానీ సంఘాల నాయకుల్లో అత్యధికంగా విధుల కు దూరంగా ఉంటు న్నట్లు ప్రభుత్వం గుర్తించింది, దీనిని సీరియస్‌గా పరిగణిస్తారనే వాద నలు వినిపిస్తున్నాయి. విద్యాసంవత్సరం ప్రారంభంకాగానే ఆలస్యంగా వెళ్లిన టీచర్ల సీఎల్స్, ఈఎల్స్‌కు కోత పెట్టబోతు న్నారనే ప్రచారం జోరుగా సాగుతున్నది. చూడాలి మరి!

# ఆ సీటు త్రిషదే.. విజయ్ మాస్టర్ ప్లాన్..! అరవ రాజకీయాల్లో సరికొత్త సంచలనం..!!

**మన దునియా,తమిళనాడు:మే 04**

ఓట్ల లెక్కింపులో టీవీకే 100కు పైగా స్థానాల్లో ఆధిక్యంతో దూసుకుపోతుంటే.. చెన్నై నీలన్‌కరైలోని విజయ్ నివాసం వద్ద అసలైన పొలిటికల్ డ్రామా మొదలైంది. ఇవాళ ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న నటి త్రిష.. నేరుగా విజయ్ ఇంటికి చేరుకోవడం హాట్ టాపిక్‌గా మారింది. అంతేకాకుండా త్రిష పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారన్న ప్రచారం జోరందుకుంది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల రోజున ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తమిళగ వెట్రి కజగం అధినేత విజయ్ ప్రభంజనం సృష్టిస్తుండగా.. అందరి దృష్టి ఇప్పుడు నటి త్రిషపై మళ్లింది. ఇవాళే ఆమె పుట్టినరోజు కావడం గమనార్హం. ఈ ఎన్నికల్లో విజయ్ 100కు స్థానాల్లో ఆధిక్యంలో దూసుకెళ్తున్నారు. దీంతో ఆయన ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఫిక్స్ అయిపోయింది. ఈ క్రమంలో ఇవాళ ఉదయం త్రిష తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. బర్త్ డే సందర్భంగా దర్శించుకున్నారని ఆమె ఫ్యాన్స్ అంటుంటే.. విజయ్ గెలుపు కోసమేనని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే తిరుమల దర్శనం తర్వాత ఆమె నేరుగా నీలన్‌కరైలోని విజయ్ నివాసానికి చేరుకోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఎన్నికల్లో విజయంపై ఆమె విజయ్‌కు అభినందనలు తెలిపారు.

**విజయ్ త్రిష టార్గెట్‌గా విపక్షాల ప్రచారం:**

ఎన్నికల ప్రచార సమయంలో విజయ్, త్రిషల స్నేహాన్ని అస్త్రంగా చేసుకుని డీఎంకే, బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా తమిళనాడు బీజేపీ నేత నైనార్ నాగేంద్రన్.. విజయ్, త్రిష ఇంటి నుండి బయటకు రావాలి అంటూ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో సంచలనం రేపాయి. అయితే ఈ విమర్శలన్నింటినీ పక్కన పెట్టి ఓటర్లు టీవీకే వైపు మొగ్గు చూపడం గమనార్హం. ఈ నేపథ్యంలో విజయ్, త్రిష హ్యాష్ ట్యాగ్ నెట్టింట్



ట్రెండింగ్‌గా మారింది.

**విజయ్ రాజీనామా చేసే స్థానంలో త్రిష..?**

విజయ్ తాను పోటీ చేసిన తిరుచ్చి ఈస్ట్, పెరంబూర్.. ఈ రెండు చోట్లా విజయం దిశగా దూసుకుపోతున్నారు. ఒకవేళ రెండు చోట్లా గెలిస్తే, ఆయన ఒక స్థానానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఆ ఖాళీ అయ్యే స్థానంలో ఎవరు పోటీ చేస్తారనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ స్థానంలో త్రిష పోటిచేస్తుందనే ప్రచారం ఊపందుకుంది. గతంలో టిక్కెట్ల కేటాయింపు విషయంలోనూ టీవీకే నేతలు త్రిష ఇంటి వద్ద క్యూ కట్టినట్లు వార్తలు వచ్చాయి. దీన్ని బట్టి పార్టీలో ఆమె ప్రాధాన్యత ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. మరికొందరు మాత్రం విజయ్ తండ్రి ఎస్.ఏ. చంద్రశేఖరన్ బరిలో ఉంటారని చెబుతున్నారు. కాగా విజయ్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తుండగా త్రిష రాజకీయ అరంగేట్రంపై వస్తున్న వార్తలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## నకిలి నోట్లను చలామణి చేస్తున్న ఎనిమిది వ్యక్తులు అరెస్టు

**మన దునియా వరంగల్ జిల్లా:మే 04**

నకిల నోట్లను తయారుచేసి (ప్రింట్ తీసి) మార్కెట్లో చలామణి చేస్తున్న ముగ్గురు వ్యక్తులను మరియు తెలంగాణలో తక్కువ డబ్బులకు, ఎక్కువ డబ్బులను 1:3లో తయారుచేసి ఇస్తామని చెప్పి కోరిన వారికి రూపాయలు 500 నోట్ల పరిమాణంలో నెల్ల కాగితలను ఇస్తూ మోసాగిస్తున్న ఐదుగురు వ్యక్తులను వరంగల్ టాస్క్ ఫోర్స్ మరియు నర్సంపేట పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నిందితుల నుండి నకిలి నోట్లను, అసలు 1,48,000 రూపాయలను మరియు సుమారు 28 లక్షల విలువగల ల్యాప్ టాప్ లు, ప్రింటర్స్, 13 సెల్ ఫోన్లు మరియు రెండు కార్లలను స్వాధీన పరుచుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితులు: 1) శాగంటి కిరణ్, నివాసం: నర్సంపేట: 2) నీరటి శివ, నివాసం: నర్సంపేటి మరియు 3) నీరటి రంజిత్, నివాసం: నర్సంపేట, 4) గుడికందుల రవి, నివాసం: నర్సంపేట: 5) పోరిక రాజ్కుమార్ ఏ రాజు, నివాసం: ఘన్ పూర్ (ములుగు), 6) తనమాల రాజశేఖర్, నివాసం: వేంసూరు, ఖమ్మం: 7) ముదురుకోల యాకంబరం, నివాసం: తాతానగర్, భువనగిరి: 8) చేను సాయికిరణ్, నివాసం: కారకగూడెం (మండలం), కొత్తగూడెం కు చెందినవారిగా పోలీసులు గుర్తించారు.



## హనుమకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు





దివి 4- 5-2026 సోమవారం రోజున ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పద్మాక్షి రోడ్ హనుమకొండ నందు స్వామివారికి ఉదయం పంచామృత అభిషేకకం అర్చన బ్రహ్మోత్సవాలలో భాగంగా 300 కేజీల చక్కెరతో ఉత్సవ మూర్తిని అభిషేకించనైనది దేవాలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించినారు మధ్యాహ్నము 12 గంటలకు భజన కార్యక్రమం అనంతరము బిక్ష ఏర్పాట్లు చేయనిది దాదాపు 550 మందికి బిక్ష ఏర్పాటు చేస్తున్నాము భక్తుల సహాయ సహకారాలతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించుచున్నాము అన్నదాన కమిటీ అధ్యక్షులు గందె కృష్ణ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్ కర్రు దశరథ్ కుమార్ గంద్రతి సుధాకర్ సత్యం వంశీ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## యుద్ధం సాకుతో కొందరు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు సమాచారం.

**మన దునియా,హైదరాబాద్:మే 04**



నూనె ధరల మంటలతో సామాన్యుల బడ్జెట్ తలకిందులై, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇబ్బందులు తప్పడం లేదు..నెల రోజుల్లోనే కిలో నూనె ధర దాదాపు 22% పెరిగి, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ. 200లకు చేరుకుంది. ఈ పరిస్థితుల వల్ల వంటింటి బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం పడుతోంది. పట్టణం పరిధిలో వంట నూనె వంట ఇళ్లలో ఇజ్రాయెల్, అమెరికా–ఇరాన్ యుద్ధం మంటలు అంటుకుంటున్నాయి. అక్కడి యుద్ధం ఇక్కడ ఎఫెక్ట్ చూపిస్తోంది. ఈ దెబ్బకు వంట నూనెల ధరలు మండి పోతున్నాయి. యుద్ధం సాకుతో కొందరు వ్యాపారులు కృత్రిమ సృష్టిస్తున్నారు. దీంతో నెల రోజుల్లోనే కిలో నూనె ధర ఏకంగా 22 శాతం పెరిగి సామాన్యులకు షాకిస్తోంది. అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా ఓ వైపు రవాణా ఖర్చులు అమాంతం పెరిగిపోగా మరోవైపు గ్యాస్ ధర నిప్పులు కక్కుతున్నాయి. ఇవి చాలవు అన్నట్లు ఇప్పుడు వంట నూనెల ధరలు అదే దారిలో పయణిస్తుండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు బతుకీడ్చడం పెను భారంగా మారుతోంది. సన్ ఫ్లవర్ ఆయిల్ ధర రూ. 180 నుంచి 200 పెరిగింది. పామాయిల్ ధర రూ. 120 నుంచి రూ. 145, వేరుశనగ నూనె రూ. 15 నుంచి 20కి చేరుకుంది. ఇక 5 కిలోల డబ్బా రూ. 1000 నుంచి రూ. 1150 లకు 15 కిలోల టిన్ను(హోల్సేల్) రూ. 2300 నుంచి రూ. 2400 వరకు పెరిగింది. ఇక రైస్ బ్రౌన్ నూనె ధర లీటర్ రూ. 150 నుంచి రూ. 165కు, వనస్పతి ఆయిల్ లీటర్ రూ. 130 నుంచి రూ. 160కి, సోయాబీన్స్ ఆయిల్ రూ. 150 ?? . 1703, ? 3 .130 నుంచి రూ. 160 కి చేరుకుంది. ఇప్పటికే కమర్షియల్ సిలిండర్ ధరలు భారీగా పెరగడంతో ఓ వైపు బయట హోటళ్లు, రెస్టారెంట్లలో ధరలు పెరుగుతుండగా మరోవైపు వంటనూనెల ధరలు ఆకాశానికి అంటుతుండటంతో సామాన్యుల వంటింటి బడ్జెట్లో భారీగా మార్పులు వస్తున్నాయి. దీంతో అధికారులు రంగంలోకి దిగి కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులపై తనిఖీలు చేపట్టి ధరలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

## దళపతి విజయ్ సర్కార్!

**మన దునియా,హైదరాబాద్:మే 04**

తిరిగి వెళ్లే ఐడియానే లేదు, ఐ యాం కమిం గ్ తన పొలిటికల్ కెరీర్ పై ఇంటు ఇస్తూ... జననాయగన్, మూవీలో హీరో విజయ్, చెప్పిన డైలాగ్ ఇది అన్నట్టు గానే తమిళనాడు రాజకీయాల్లోకి అడుగుపెట్టిన అయన ఎంట్రీ లోనే ప్రజలతో విజిల్ వేయించారు. ఎగ్జిట్ ఫోల్ అంచ నాలను తలకిందులు చేస్తూ తన సర్కార్ ను స్థాపించుకున్నాడు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో టీవీకే పార్టీ స్పష్టమైన ఆధి క్యాన్ని కొనసాగిస్తోంది. దళపతి విజయ్ తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. తమిళనాడులో టీవీకే దూసుకెళుతుండటంతో పక్క రాష్ట్రాల రాజకీయ నాయకులు టీవీకే పార్టీ అధినేత విజయ్,కు అందరూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ టీవీకే పార్టీ రాజకీయా ల్లోకి చారిత్రాత్మకంగా ఎంట్రీ ఇచ్చింది. ఓ స్పష్టమైన ట్రెండ్ బలపడుతోంది, అంటు న్నారు ఆయన పార్టీ శ్రేణులు. రాష్ట్ర ప్రయో జనాలకు కట్టుబడి, నిష్పక్షపాతంగా, విశ్వసనీయంగా ఉండే ప్రాంతీయ పార్టీలకు దక్షిణ భారతదేశంలో చోటు ఖాయమనే భరోసాని కల్పిస్తోంద న్నారు. ఈ ఎన్నికల్లో పాత పార్టీలు చాలా కష్టంగా బరిలోకి దిగుతుంటే.. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వారు నూతన ఉత్సాహం, శక్తి, ఏకాగ్ర తను, నూతన ఉత్సా హాన్ని తీసుకొస్తున్నా రని, వ్యాఖ్యానించా రు. తమిళనాడులో విజయ్, గెలుపు దక్షిణాది రాష్ట్రాల్లో కొత్త పార్టీలకు అవకాశం ఉంటుందనే బలమైన సంకేతాలు పంపిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి

**తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్**

**మన దునియా,షాద్ నగర్:మే 04**



షాద్ నగర్: గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ కూలీల వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన ఫరూక్నగర్ మండలం బూర్గుల గ్రామంలో ఉపాధి హామీ పనిచేసిన ప్రదేశాన్ని సందర్శించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటివరకు పనిచేసిన ఉపాధి హామీ కార్మికుల వేతనాలు చెల్లించక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నాయని ఆయన విమర్శించారు ఉపాధి హామీ కార్మికులకు వారం వరం పే స్లిప్పులను ఇవ్వాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని కొత్తగా తెచ్చిన వి బ్ జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని రోజువారీ కనీస వేతనం 307 నుంచి 800 రూపాయలు పెంచాలని కనీస పని దినాలు 200 రోజులు పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అయినా ప్రభుత్వని డిమాండ్ చేశారు అదేవిధంగా నూతనంగా రోజువారి రెండు పూటలు రెండు ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలని పైన ప్రభుత్వాన్ని వెంటనే సమస్యలు పరిష్కరించాలని లేనిచో ఎంపీడీవో కార్యాలయాన్ని కార్మికులతో ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు ఉపాధి కూలీలు రవి నర్సింలు సత్తయ్య నరసమ్మ రవి అందాలు అంజమ్మ ఈశ్వరమ్మ నరసమ్మ జయమ్మ బాలయ్య సంతోష పార్వతమ్మ యాదమ్మ జ్యోతి సత్తెమ్మ మౌనిక లింగమయ్య రాములమ్మ అరుణ బాలకిషన్ సత్తెమ్మ లింగమ్మ లక్ష్మమ్మ శాంతమ్మ భారతమ్మ తదితరులు పాల్గొన్నారు..

## వడగండ్ల బీభత్సం... రైతులకు భారీ నష్టం

**మన దునియా మహబూబాబాద్:గంగారం,నర్సిగూడెం:మే 04**



మహబూబాబాద్::గంగారం మండలం నర్సిగూడెం గ్రామంలో కురిసిన భారీ వడగండ్ల వాన రైతుల ఆశలపై నీళ్లు చల్లింది. అకస్మాత్తుగా కురిసిన రాళ్ళ వర్షానికి మొక్కజొన్న,మామిడి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చెట్లపై ఉన్న కాయలు భారీగా నేలరాలడంతో రైతులు లబోదిబోమంటున్నారు. మండలంలో కురిసిన వర్షాలకు మొక్కజొన్న, మామిడి తోటల్లో కాయలు విపరీతంగా రాలిపోయాయి. మరికొన్ని కాయలకు గాయాలవడంతో మార్కెట్లో వాటికి సరైన ధర లభించదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడిపై ఆందోళన : చేతికి వస్తుందనుకున్న పంట కళ్ళ ముందే రాలిపోవడంతో, పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేలా లేదని రైతులు వాపోతున్నారు.అకాల వర్షం వల్ల నష్టపోయిన తమను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

## ప్రజావాణిలో 38 ఫిర్యాదుదారుల స్వీకరించిన

**మన దునియా,ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా:మే 04**

నిజామాబాద్ పోలిస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదు దారుల నుండి 38 ఫిర్యాదులను నగర పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని తెలుసుకుని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ సాయి చైతన్య తెలియజేశారు.




# చరిత్ర సృష్టించిన సుమతి ఐపీఎస్ -- తొలి మహిళా కమిషనర్గా బాధ్యతలు

**మన దునియా,హైదరాబాద్:మే 04**

హైదరాబాద్ పోలీసు చరిత్రలో ఒక గొప్ప మైలురాయి నమోదు అయింది. బడుగుల సుమతి ఐపీఎస్ మల్కాజిగిరి పోలీస్ కమిషనర్గా బాధ్యతలు స్వీకరించి, ఈ పదవిని చేపట్టిన తొలి మహిళగా చరిత్ర సృష్టించారు. ఆమె నియామకం తెలంగాణ పోలీస్ వ్యవస్థలో ఒక కొత్త దిశగా నిలిచింది. 2026 ఏప్రిల్ 24న జరిగిన ఐపీఎస్ అధికారుల బదిలీలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సుమతిని మల్కాజిగిరి కమిషనర్గా నియమించింది. దాదాపు రెండు శతాబ్దాల చరిత్ర కలిగిన హైదరాబాద్ పోలీస్ వ్యవస్థలో మహిళా నాయకత్వానికి ఇది ఒక గొప్ప గుర్తింపు. 2006 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన సుమతి, తన సేవా ప్రయాణాన్ని 2001లో గ్రూప్–1 డీఎస్పీగా ప్రారంభించారు. ఆమె ముందు కమిషనర్గా ఉన్న అవినాష్ మహంతి స్థానంలో బాధ్యతలు చేపట్టారు. సుమతి రాకతో పోలీసింగ్లో మానవీయ దృక్పథం, నూతన ఆలోచనలకు ప్రాధాన్యం పెరుగుతుందని భావిస్తున్నారు.

ఇంటెలిజెన్స్లో విశేష సేవలు

మల్కాజిగిరికి ముందుగా సుమతి స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ లో ఐజీగా పనిచేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఆమె చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారు. రెండు సంవత్సరాల్లో 591 మంది మావోయిస్టుల లొంగుబాటుకు దోహదం చేయడం ఆమె కెరీర్లో ఒక గొప్ప విజయంగా నిలిచింది.అలాగే 2026లో ప్రముఖ మావోయిస్టు నాయకుడు తిప్పిరి తిరుపతి (దేవుజి) లొంగుబాటుకు ఆమె చేసిన చర్చలు అత్యంత ప్రాముఖ్యంగా నిలిచాయి. "యూనిఫాం వెనుక మనిషి" అనే భావనతో ఆమె నమ్మకాన్ని పెంచుతూ, శాంతి స్థాపనలో కీలకంగా పనిచేశారు.

టెక్నాలజీ వినియోగంలో ముందంజ



మేదారం జాతర సమయంలో భారీ జనసందోహాన్ని నియంత్రించేందుకు ఆధారిత డ్రోన్ టెక్నాలజీ ను వినియోగించి, ఆధునిక పోలీసింగ్కు నాంది పలికారు.

మహిళా భద్రతపై దృష్టి

సీఐడీ మహిళా రక్షణ విభాగంలో డీఐజీగా పనిచేసినప్పుడు "షీ టీమ్స్" కార్యక్రమాన్ని బలోపేతం చేసి, మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చారు.

పురస్కారాలు

2022లో "విధిష్ట మహిలా పురస్కార్"తో పాటు, గణతంత్ర దినోత్సవ సందర్భంగా "పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్" అందుకున్నారు.

ముందున్న సవాళ్లు

మల్కాజిగిరి ప్రాంతం పట్టణ విస్తరణ, సంక్లిష్ట జనాభా నిర్మాణంతో ప్రత్యేక సవాళ్లను ఎదుర్కొంటోంది. అయితే సుమతి సహనం, చర్చల నైపుణ్యం ఈ సవాళ్లను అధిగమించడంలో సహాయపడతాయని అధికారులు విశ్వసిస్తున్నారు.

సమగ్ర సందేశం

సుమతి నియామకం తెలంగాణ ప్రభుత్వ దృష్టిలో సమానత్వం, తెలివైన మరియు మానవీయ పోలీసింగ్కు సంకేతంగా నిలిచింది. మహిళలు కూడా ఉన్నత స్థాయిలో నాయకత్వం వహించగలరని ఆమె మరోసారి నిరూపించారు.

# ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు.





**కలెక్టర్ ఇలా త్రిపాఠి.**
**కొనుగోళ్లను పక్కాగా పర్యవేక్షణ జరపాలని అధికారులకు ఆదేశం.**
**మోర్తాడ్, దోన్పాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన.**

**మన దునియా,ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా:మే 04**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజవర్గంలోని మోర్తాడ్ ఆకస్మికతనికి చేసిన జిల్లా కలెక్టర్, ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు. కలెక్టర్ ఇలా త్రిపాఠి. కొనుగోళ్లను పక్కాగా పర్యవేక్షణ జరపాలని అధికారులకు ఆదేశం. మోర్తాడ్, దోన్పాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన.కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ వేగవంతంగా జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు గాను సంబంధిత అధికారులు కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ ధాన్యం సేకరణ తీరును నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మోర్తాడ్ మండల కేంద్రంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సోమవారం తనిఖీ చేశారు. ఇదే మండలంలోని దోన్పాల్ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సైతం సందర్శించారు. రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ధాన్యం కొనుగోళ్లలో ఒకింత జాప్యం జరుగుతోందని, ట్రక్ షీట్ వివరాలు తమకు అందించడం లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తేగా, మోర్తాడ్ సహకార సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జి దిలీప్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, షోకాజ్ నోటీసు జారీ చేయాలని డీసీఓను ఆదేశించారు. పూర్తి పారదర్శకంగా పని చేస్తూ రైతులు నష్టపోకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచనలు చేశారు. పంట సాగు చేసిన ప్రతి రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని, వరుస క్రమంలో రైతుల వివరాలు నమోదు చేసుకుని, ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని వెంటవెంటనే తూకం వేయించాలన్నారు. మిల్లుల వద్ద ధాన్యం వేగంగా దిగుమతి చేసుకుని, సత్వరమే ట్రక్ షీట్లు అందించేలా చూడాలని తహసీల్దార్ ను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బందులు పడకూడదని, కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యాతా ప్రమాణాలను పరిశీలించి తూకం జరిపించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రాన్ని సందర్శిస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. కాగా, రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడి, శుభ్రపరచి బాగా ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తేవాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్డీఓ సాయన్న, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, స్థానిక అధికారులు ఉన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# కార్మిక క్షేత్రంలో కార్మికోద్యమాలు బలోపేతం చేయండి






**ఏఐటీయూసీ రామగుండం నగర మూడో మహాసభలో సిపిఐ-ఏఐటియుసి జిల్లా కార్యదర్శులు తాండ్ర సదానందం,కడారి సునీల్ లా పిలుపు**

**మన దునియా,రామగుండం:మే 04**

ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ రామగుండం నగర సమితి మూడో మహాసభలు ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో హట్టహాసంగా ఎర్ర తోరణాలతో పండుగ వాతావరణంలో జరిగింది. మహాసభ సూచికశీగా ముందుగా ఏఐటీయూసీ సినియర్ నాయకులు అబ్దుల్ కరీం జెండా ఆవిష్కరణ చేసారు.అమర వీరులకు సంతాపం శనిగరపు చంద్ర శేఖర్ ప్రవేశపెట్టినారు.మౌనం పాటించారు. మహాసభలకు అబ్దుల్ కరీం అధ్యక్షత వహించగా, శనిగరపు చంద్ర శేఖర్ కార్యదర్శి నివేదికా ప్రవేశపెట్టిన అనంతరం సభలో మన ముఖ్య అతిథులుగా సిపిఐ-ఏఐటీయూసీ జిల్లా జిల్లా కార్యదర్శులు తాండ్ర సదానందం, కడారి సునీల్,కార్పొరేటర్ మార్కాపూరి సూర్య లు పాల్గొని ప్రసంగిస్తూ కార్మిక క్షేత్రంలో కార్మికోద్యమాలు బలోపేతం చేయాలని కార్మిక వర్గానికి వారు పిలుపునిచ్చారు. ఇది పారిశ్రామిక ప్రాంతం ఈ కార్మిక క్షేత్రంలో ఉన్న సంఘటిత కార్మికులు తమ హక్కుల కోసం ఏఐటీయూసీ జెండా అండగా ఉంటుందని పోరాటాలు చేసి తమ హక్కుల కోసం ఉద్యమాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈనెల 24న సుల్తానాబాద్ లో జరిగే ఏఐటీయూసీ నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని వారు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కేంద్రంలో బి జె పి మోడీ ప్రభుత్వం అతి క్రూరంగా కార్మిక వర్గాన్ని బజారున పడేసే విదంగా పెట్టుబడి దారులైన ఆదాని, అంబానిలు మరింత సంపన్నులు అయ్యేందుకు 44 కార్మిక చట్టాలను తొలగిస్తామనే ఆలోచనను విరమించుకోవాలని నరేంద్ర మోడీ ఖబర్దార్ కార్మికుల అగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ మహాసభ కార్యక్రమంలో ఏఐటీయూసీ రామగుండం నగర సమితి నాయకులు అబ్దుల్ కరీం,శనిగరపు తిరుమల -చంద్రశేఖర్, యేర్రల లేనిన్ రెడపాక లక్ష్మీన్, నాంసాని శంకర్, వైనాల రవి, కలికోట సతీష్ కుమార్, ఓదెల రమేష్,పులిపాక విజయలక్ష్మి శేఖర్ భోగే వందన పిట్టల అమూల్య పాకాలపాటి నాగమణి శేఖర్ బుర్ర సాయి చరణ్ సకటం రమ్యశ్రీ దాసం సుబ్బరాజు తణుకు సత్యనారాయణ రేణిగుంట్ల పోశం కాంపల్లి రాజయ్య కాసిపేట రాజేశ్వరి జులా లక్ష్మి షేక్ మసూద్ బాల్ రాజ్ ఐలక్క తదితరులు పాలుగోన్నారు.

# ఏపీలో మళ్లీ 'నక్ష' సర్వే.. ఇక ప్రతి ఇంటికి ప్రత్యేక ప్రాపర్టీ కార్డు

- నగరాలు, పట్టణాల్లోని ఆస్తులకు ప్రాపర్టీ కార్డులు జారీ చేయనున్న ఏపీ ప్రభుత్వం
- కేంద్ర ప్రభుత్వ 'నక్ష' ప్రాజెక్టు కింద డ్రోన్ల సహాయంతో సర్వే పునఃప్రారంభం
- క్యూఆర్ కోడ్‌తో కూడిన కార్డు ద్వారా ఆస్తి వివరాలు, రిజిస్ట్రేషన్ సులభతరం
- బ్యాంకు రుణాలు పొందడం, మున్సిపల్ ప్రణాళికల రూపకల్పనకు ఈ కార్డులు కీలకం
- 2027 మార్చి నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం



**మన దునియా,ఆంధ్రప్రదేశ్:మే 04**

ఏపీలోని నగరాలు, పట్టణాల్లో నివసించే ప్రజల ఆస్తులకు పటిష్ఠమైన భద్రత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతి కుటుంబానికి చెందిన ఇళ్లు, స్థలాలు, ఇతర ఆస్తుల వివరాలతో కూడిన 'ప్రాపర్టీ కార్డు'లను జారీ చేయాలని నిశ్చయించింది. ఇందుకోసం గతంలో మధ్యలోనే నిలిచిపోయిన 'నక్ష' (నేషనల్ జియోస్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్) ప్రాజెక్టును తిరిగి పట్టాలెక్కించనుంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ సర్వేను పునఃప్రారంభించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. గ్రామాల్లో 'స్వామిత్వ' పథకం తరహాలోనే పట్టణ ప్రాంతాల్లోనూ ప్రజల ఆస్తులను ఆధునిక డ్రోన్లు, జీఐఎస్ టెక్నాలజీ ఉపయోగించి సర్వే చేయాలని కేంద్రం 2024లో 'నక్ష' ప్రాజెక్టును ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 152 నగరాలు, పట్టణాలను ఎంపిక చేయగా, అందులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాకినాడ, ఏలూరు, గుంటూరు, మంగళగిరి-తాడేపల్లి, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, కుప్పం, అనంతపురం వంటి తొమ్మిది నగరాలు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఈ నగరాల్లో సర్వే ప్రక్రియ కొంతవరకు జరిగినా, రికార్డుల నమోదు, మ్యాపింగ్ వంటి కీలక పనులు పూర్తికాలేదు. దీంతో వాస్తవ గడువు ముగిసినప్పటికీ, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిచేయడంపై ప్రత్యేక దృష్టి సారించింది. 2027 మార్చి నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ప్రతి ఆస్తి యజమానికి ఒక ప్రాపర్టీ కార్డు లభిస్తుంది. ఈ కార్డుపై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఆస్తికి సంబంధించిన పూర్తి వివరాలు (విస్తీర్ణం, హద్దులు, యజమాని వివరాలు) సులభంగా తెలుసుకోవచ్చు. దీనివల్ల ఆస్తుల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ వంటి ప్రక్రియలు మరింత పారదర్శకంగా, వేగంగా పూర్తవుతాయి. అంతేకాకుండా, ఈ కార్డులను ప్రామాణికంగా చూపి బ్యాంకుల నుంచి సులభంగా రుణాలు పొందే అవకాశం ఉంటుంది. మరోవైపు, మున్సిపల్ అధికారులకు తమ పరిధిలోని ఆస్తులపై స్పష్టమైన సమాచారం ఉండటంతో నగర ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన మరింత సులభతరం అవుతుంది. త్వరలోనే ఈ సర్వే పునఃప్రారంభంపై ప్రభుత్వం నుంచి అధికారికంగా స్పష్టత రానుంది.

## అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు

**మన దునియా,గూడూరు:మే 04**




అక్రమ రవాణా జరిగితే పోలీస్ లకు కు సమాచారం ఇవ్వాలి: గూడూరు సీఐ వినయ్ కుమార్ ఆవులు, దూడల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, వ్యక్తిగత దాడులకు పాల్పడడం చట్టరీత్యా నేరమని సీఐ అన్నారు. పశువుల రవాణాకు సంబంధించిన నిబంధనలు, చట్టపరమైన అంశాలపై గో రక్షణ కమిటీ తో కొత్తగూడెం పోలీస్ స్టేషన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, గో రక్షకుల పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోని దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు వుంటాయని అన్నారు.పశువుల అక్రమ రవాణాను గమనిస్తే, వెంటనే కొత్తగూడ యస్. ఐ. , లేదా గూడూరు సి ఐ లకు లేదా , డయల్ 100 కు సమాచారం అందించి సహకరించాలన్నారు.ఇప్పటికే జిల్లా సరిహద్దులో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించి, పట్టుబడిన పశువులను దగ్గరలోని గోశాలలకు తరలించడం జరుగుతుంది . ఆవులు, దూడల అక్రమ రవాణా, అమ్మకం లేదా వధకు వ్యతిరేకంగా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని అన్నారు. పశువుల రవాణాదారులు అందరూ పశువైద్యుల నుండి చెల్లుబాటు అయ్యే ధృవపత్రాలు, అధికారిక రవాణా రసీదులను కలిగి ఉండాలన్నారు. శాంతిని కాపాడటానికి జంతు సంక్షేమ నిబంధనలను పాటించడానికి పరిపాలనకు సహకరించాలని సంబంధిత వర్గాలందరికీ విజ్ఞప్తి చేశారు. ఏమైనా సమస్యలుంటే స్థానిక పోలీసులకు తెలియజేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తును పటిష్టం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## బిజెపి మూడు రాష్ట్రాల్లో ఘనవిజయం




**మన దునియా, వాజేడు,మే 4**

ములుగు జిల్లా వాజేడు మండల బిజెపి అధ్యక్షుడు మాట్లాడుతూ బెంగాల్లో ఘన విజయం సాధించడం గొప్ప పరిణామం అనేకమంది కార్యకర్తల బలిదానం త్యాగాలు ఫలితం బెంగాల్ విజయం అదేవిధంగా అస్సాంలో మూడోసారి తిరిగి బిజెపి గెలవడం పుదిచ్చేరిలో బిజెపి నేతృత్వంలో ఎన్డీఏ గెలవడం మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయాని గెలిచినందుకు ఆనందంతో వాజేడు మండల కేంద్రంలోని బాణాసంచా భారీ ఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్ది జగపతిబాబు సీనియర్ నాయకులు కందుల రామకిషోర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ సాగి సీతారామరాజు యాలం సుబ్బయ్య బడే షణ్ముఖరావు శ్రీను తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ గెలుపు... దేశవ్యాప్తంగా సంబరాల జోరు!

**మన దునియా,న్యూఢిల్లీ:మే 04**



దేశ రాజకీయాల్లో మరోసారి తన బలం చాటుకున్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తాజా ఎన్నికల ఫలితాలతో విజయం సాధించగా... పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉప్పొంగింది. ఫలితాలు వెలువడిన వెంటనే దేశవ్యాప్తంగా కార్యాలయాలు, వీధులు పండుగ వాతావరణంలో మునిగిపోయాయి. సంబరాల సందడి విజయ వార్తలు రాగానే కార్యకర్తలు భారీగా గుమికూడి నినాదాలు చేస్తూ, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. పటాకులు పేలుస్తూ, డప్పుల మోతల మధ్య ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా కీలక రాష్ట్రాల్లో ఈ సంబరాలు మరింత ఉత్సాహంగా కొనసాగాయి. నేతల సందేశాలు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ విజయాన్ని ప్రజల ఆశీస్సుల ప్రతిఫలంగా అభివర్ణించారు. పార్టీ నాయకత్వం మొత్తం కార్యకర్తలకు అభినందనలు తెలియజేసింది. కార్యాలయాల్లో పండుగ వాతావరణం దేశ రాజధాని నుంచి రాష్ట్ర కేంద్రాల వరకు బీజేపీ కార్యాలయాలు రంగుల కాంతులతో మెరిసిపోయాయి. సంప్రదాయ వంటకాలతో పాటు మిఠాయిల పంపిణీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కొన్నిచోట్ల స్థానిక సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రత్యేక వంటకాలు పంచుకున్నారు. ప్రజల్లో మిశ్రమ స్పందన ఒకవైపు బీజేపీ శ్రేణుల్లో సంబరాలు ఉరకలు వేస్తుండగా... మరోవైపు ప్రతిపక్షాలు ఫలితాలపై విశ్లేషణ మొదలుపెట్టాయి. ప్రజల తీర్పు దేశ రాజకీయ దిశను మళ్లీ నిర్దేశించిందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. రాజకీయ ప్రభావం ఈ గెలుపుతో దేశ రాజకీయాల్లో బీజేపీ ప్రభావం మరింత బలపడినట్టే కనిపిస్తోంది. రాబోయే ఎన్నికలపై కూడా ఈ ఫలితాలు ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా, బీజేపీ విజయం పార్టీకి కొత్త ఊపునిచ్చింది. సంబరాల సందడి దేశవ్యాప్తంగా ఇంకా కొనసాగుతూనే ఉంది

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# నేతకాని కులం 'అస్తిత్వ' పోరాటం: గెజిట్‌లో పేరు మాయం

**పాలకుల నిర్లక్ష్యంపై జాడి ఈశ్వర్ నేతకాని ఆగ్రహం**

**మన దునియా,వెంకటాపురం/వాడగూడెం,మే 04**



తెలంగాణ గడ్డపై గోదావరి తీర వెంబడి, ప్రకృతి ఒడిలో జీవించే అరుదైన అడవి తెగ 'నేతకాని' కులం నేడు ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడింది. అడవి బిడ్డలుగా, చేనేత వారసులుగా భారతీయ సంస్కృతికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన తమ కులాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విస్మరించడం అత్యంత దారుణమని తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి ఈశ్వర్ నేతకాని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

**విశిష్ట సంస్కృతి -- వీడని పోరాటం:**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేతకాని కులం కేవలం ఒక సమూహం కాదని, అది ఒక అద్భుతమైన జీవన సంస్కృతికి చిరునామా అని కొనియాడారు. "మా సంప్రదాయాలు మిగిలిన కులాల కంటే భిన్నమైనవి. మా పెళ్లిళ్లు పీటలపై జరగవు; తరతరాలుగా మేము బట్టలు నేసిన 'ధోనుగ కర్ర' మీదనే మా వివాహ వేడుకలు జరుగుతాయి. బతుకమ్మ పండుగను కూడా దసరా సమయంలో కాకుండా, దసరా పండుగలు అయిన తర్వాత మాకు బ్రతుకులో వెలుగులు నింపిన ప్రత్యేక మాసంలో 'దీపావళి బతుకమ్మ' పేరుతో వరంగల్ సీతంపేటలో మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరుపుకుంటాం. అలాగే 'పోలాల అమావాస్య' మా ముఖ్యమైన కుల పండుగ. చనిపోయిన పెద్దల గౌరవ కార్యక్రమాలు, ఎడ్లను పూజించడం, ఎడ్ల మట్టి ప్రతిమలను తయారు చేసి గంగమ్మ ఒడికి చేర్చడం మా సంస్కృతిలో భాగం" అని వివరించారు.

**అడవి తెగ హస్తకళలు -- పాలకుల నిర్లక్ష్యం:**

"మొట్టమొదటిసారి దొడ్డు బట్టలు నేసింది మా నేతకాని కులమే. అడవిలో దొరికే కంక బొంగులు, తీగలతో తట్టలు, బుట్టలు అల్లడం.. కోపిరితో నులక మంచాలు తయారు చేయడం.. చేపల వలలు, అడవి నారతో తాళ్లు సిద్ధం చేయడం వంటి హస్తకళల్లో మా వారు సిద్ధహస్తులు. ప్రకృతిని నమ్ముకుని బతికే అడవి తెగ మాది. చేనేత నుండి పుట్టిన నేతకాని తెగ మాది. కానీ నేడు పాలకులు మమ్మల్ని అధికారిక రికార్డుల నుంచి తుడిచిపెట్టేస్తూ, మా అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారు" అని వాపోయారు.

**గెజిట్ గందరగోళం -- నిరుద్యోగుల ఆవేదన:**

తెలంగాణ, మహారాష్ట్ర, ఛతీస్‌గఢ్ సరిహద్దుల్లోని గోదావరి ప్రాంతాల్లో మాత్రమే నివసించే మా జాతికి కుల గణనలో చోటు కల్పించకపోవడం అన్యాయమని జాడి ఈశ్వర్ నేతకాని మండిపడ్డారు. కేంద్ర గెజిట్‌లో 'మాల సాలె', 'నెట్కాని' అని తప్పుగా ఉండటం వల్ల కేంద్ర ఉద్యోగాలకు, ఉన్నత చదువులకు దరఖాస్తు చేసేటప్పుడు మా యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనివల్ల వందలాది మంది భవిష్యత్తు అంధకారమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రభుత్వాలకు ప్రధాన డిమాండ్లు:**

కుల గణన సవరణ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రికార్డులను సవరించి 'నేతకాని' పేరుతో అధికారికంగా లెక్కలు విడుదల చేయాలి.

అసెంబ్లీ తీర్మానం: రాష్ట్ర ప్రభుత్వం మా కులం పేరును గెజిట్‌లో చేర్చడంపై అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర గెజిట్‌లో 'నేతకాని' పేరు వచ్చేలా ఒత్తిడి తీసుకురావాలి. కేంద్ర ప్రభుత్వం కూడ నేతకాని పేరుని గెజిట్లో చేర్చాలి.

ఏజెన్సీ హక్కులు: అడవి తెగగా గుర్తించి, మాకు రాజ్యాంగబద్ధంగా అందాల్సిన అన్ని ఏజెన్సీ ఫలాలు, హక్కులు తక్షణమే అమలు చేయాలి.

ప్రత్యేక జీవో: ఏజెన్సీ ప్రాంత హక్కులు వర్తించేలా చదువు, ఉద్యోగాల దరఖాస్తుల్లో 'నేతకాని' అనే పేరు మాత్రమే చెల్లుబాటయ్యేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు జీవో జారీ చేయాలి.

**హెచ్చరిక:**

"మాది గోదావరి తీరంలో పోరాడి బతికిన నేతకాని తెగ జాతి. మమ్మల్ని కేవలం ఓటు బ్యాంకుగా చూస్తే సహించేది లేదు. మా హక్కులను విస్మరిస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న నేతకాని బిడ్డలను ఏకం చేసి చలో అసెంబ్లీ, చలో ఢిల్లీ వంటి ఉధృత పోరాటాలకు వెనకాడబోము" అని జాడి ఈశ్వర్ నేతకాని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.

# వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్ఫరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.

# కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.

**పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్ లో ముందస్తు అడ్మిషన్ చేస్తున్న స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పూల్లూరి సింహాద్రి సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ రోడ్లో జరిగిన విలేకరుల సమావేశం అన్నారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పూల్లూరి సింహాద్రి మాట్లాడుతూ, 2026-27విద్యా సంవత్సరానికి ఎటువంటి అనుమతులు లేకుండా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల పేరుతో కొత్త బోర్డులు వెలిశాయని, పట్టణంలో, గ్రామాలలో తిరుగుతూ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని అన్నారు. అనుమతులు లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తూ ఎటువంటి వసతులు చూపించకుండా బ్రోచర్లో ఫీజులను మెన్షన్ చేయకుండా తల్లిదండ్రుల దగ్గర వాళ్ళ అమాయకత్వం ఆసరా చేసుకొని లక్ష నుంచి లక్షన్నర వరకు ఫీజు ఉందని చెప్పి ముందుగా వేల రూపాయలు కట్టి స్లాట్ బుక్ చేసుకోవాలని ప్రచారానికి దిగారని తెలిపారు. ఇంత యాధేచ్చగా అడ్మిషన్లు జరుగుతున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ముందస్తుగా కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల అడ్మిషన్స్ కార్యకలాపాలు




నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు కనీసం తనిఖీలు చేయడం లేదన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ఇచ్చే మూడుపులు తీసుకొని అనుమతులు ఇస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి అనుమతి లేకుండా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు, మహేష్, నవీన్, వినయ్, శ్రీధర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో మహిళ ఆత్మహత్యాయత్నం





**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా,ప్రతినిధి విశ్వంభర:., నిజామాబాద్: ఆలూర్ మండలం**

డీకంపల్లికి చెందిన చిన్మల నల్ల అనే బాధిత మహిళ తమ కుటుంబానికి జరిగిన అన్యాయం విషయంలో పోలీసులు, అధికారులు తమకు న్యాయం చేయడం లేదని మనస్తాపానికి గురై కలెక్టరేట్లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సోమవారం ప్రజావాణి జరుగుతున్న సమయంలోనే చోటు చేసుకున్న ఈ ఘటనతో అధికారులు, ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుదారులు ఒక్కసారిగా షాక్కు గురయ్యారు. పోలీసులు, ప్రభుత్వ సిబ్బంది మహిళ చేతిలోని పురుగుల మందు డబ్బాను సమయ స్ఫూర్తితో లాక్కోవడంతో ప్రమాదం తప్పింది. పోలీస్ సిబ్బంది బాధిత మహిళతో మాట్లాడి, ఆమెను సముదాయించి అధికారుల వద్దకు తీసుకెళ్లారు.నాలుగేళ్ల క్రితం గ్రామంలో తమ ఇంటి పక్కనున్న వారితో జరిగిన చిన్నపాటి వివాదంపై కుల పంచాయతీ జరిగిందని, కులసంఘం తమను దోషులుగా నిర్ధారించి తమ కుటుంబంపై కుల బహిష్కరణ వేటు వేసిందని మహిళ తెలిపింది. కొందరు కుల సంఘం సభ్యులు మాపై కక్షగట్టి ఏక పక్షంగా వ్యవహరించి, మా కుటుంబంపై కుల బహిష్కరణ శిక్ష వేశారని తెలిపింది. అప్పటి నుండి నాలుగేళ్లుగా తమ కుటుంబంతో ఎవరు మాట్లాడటం లేదని, ఎవరింట్లో శుభకార్యం జరిగినా తమను పిలవడం లేదని, కులసంఘం సమావేశాలకు కూడా తమను రానివ్వడం లేదని ఆమె వాపోయింది. కుల బహిష్కరణ చేశారనే మనస్తాపంతో తన బావ సాయిలు చనిపోతే ఆయన అంత్యక్రియలకు కూడా ఎవరు రాలేదని, కుల సభ్యులను కూడా రానివ్వకుండా కులసంఘం అడ్డుకుందని ఆరోపించింది. అంత్యక్రియలకు డప్పులు కొట్టడానికి కూడా ఎవరు రాకపోవడంతో, ప్రత్యామ్నాయంగా ఇతరుల సాయంతో డప్పులు అరేంజ్ చేసుకుని అంత్యక్రియలు పూర్తి చేశామని ఆమె తెలిపింది.

**మనస్తాపంతో కలెక్టర్ సమక్షంలోనే...**




ఈ విషయంపై నిలదీసి అడిగిన పాపానికి తమను కట్టేసి కొట్టారని బాధిత మహిళ రోధిస్తూ తెలిపింది. తమకు న్యాయం చేయాలని మాక్లూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే, పోలీసులు తమ పైనే ఎదురు కేసు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పిస్తున్నారని ఆమె వాపోయింది. చివరకు కలెక్టర్ ద్వారానైనా న్యాయం పొందుదామని కలెక్టర్కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఇప్పటికీ ముగ్గురు కలెక్టర్లు మారారని, అయినా తమకు న్యాయం మాత్రం దక్కడం లేదని రోధించింది. తమ కుటుంబానికి జరిగిన అన్యాయంపై న్యాయం కోసం పోరాడుతూ అలసిపోయానని, చివరకు చేసేదిలేక మనస్తాపంతో కలెక్టర్ సమక్షంలోనే పురుగుల మందు తాగి చావాలనుకున్నట్లు ఆమె ఏడుస్తూ తెలిపింది. ఇప్పటికైనా తమకు న్యాయం జరిపించాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేసింది.

# చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?

చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుల్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్పరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది.ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము.ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి.

ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.



# గాయంతో హార్దిక్ ఔట్.. ముంబై కెప్టెన్ గా సూర్య... లక్నోతో మ్యాచ్

**లక్నోతో మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ముంబై**

**వెన్నునొప్పి కారణంగా దూరమైన కెప్టెన్ హార్దిక్ పాండ్యా**

**ముంబై కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన సూర్యకుమార్ యాదవ్**

**ఇంపాక్ట్ సబ్స్ జాబితాలో రోహిత్ శర్మ.. జట్టులోకి కార్బిన్ బాష్**

**లక్నో తరపున అక్షత్ రఘువంశీ అరంగేట్రం**

ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరుగుతున్న ఐపీఎల్ 2026 మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడుతున్న ముంబై ఇండియన్స్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రెగ్యులర్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా వెన్నునొప్పి (బ్యాక్ స్పాజమ్) కారణంగా ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. దీంతో, అతని స్థానంలో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. టాస్ గెలిచిన సూర్యకుమార్ వెంటనే ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. వాతావరణంలో తేమ ఎక్కువగా ఉండటం, రెండో ఇన్నింగ్స్‌లో పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలించే అవకాశం ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సూర్యకుమార్ తెలిపాడు. ట్రెంట్ బౌల్ట్ స్థానంలో కార్బిన్ బాష్ జట్టులోకి రాగా, స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగనున్నాడు. తాము ఈ సీజన్‌లో అభిమానులను, జట్టు యజమానిని నిరాశపరిచామని, మిగిలిన మ్యాచ్‌లలో అత్యుత్తమ ప్రదర్శన చేసి వారికి సంతోషాన్ని పంచుతామని లక్నో కెప్టెన్ రిషభ్ పంత్ అన్నాడు. తాము టాస్ గెలిచినా బౌలింగే ఎంచుకునేవాళ్లమని చెప్పాడు. లక్నో జట్టులో మూడు మార్పులు జరిగాయి. జోష్ ఇంగ్లిస్ జట్టులోకి రాగా, యువ ఆటగాడు అక్షత్ రఘువంశీ అరంగేట్రం చేస్తున్నాడు. లక్నో సూపర్ జెయింట్స్: మిచెల్ మార్ష్, ఐడెన్ మార్క్‌రమ్, రిషభ్ పంత్ (కెప్టెన్/వికెట్ కీపర్), జోష్ ఇంగ్లిస్, నికోలస్ పూరన్, అక్షత్ రఘువంశీ, హిమ్మత్ సింగ్, మహ్మద్ షమీ, మోహ్సిన్ ఖాన్, అవేష్ ఖాన్, ప్రిన్స్ యాదవ్.

ఇంపాక్ట్ సబ్స్: మణిమారన్ సిద్ధార్థ్, దిగ్వేష్ సింగ్ రాఠీ, మయాంక్ యాదవ్, షాబాజ్ అహ్మద్, అబ్దుల్ సమద్.

ముంబై ఇండియన్స్: ర్యాన్ రికెల్టన్ (వికెట్ కీపర్), నమన్ ధీర్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, విల్ జాక్స్, రాజ్ బావా, కార్బిన్ బాష్, దీపక్ చాహర్, జస్ప్రీత్ బుమ్రా, ఏఎం ఘజన్‌ఫర్, రఘు శర్మ. ఇంపాక్ట్ సబ్స్: రోహిత్ శర్మ, మయాంక్ రావత్, రాబిన్ మింజ్, శార్దూల్ ఠాకూర్, ట్రెంట్ బౌల్ట్.



## ఆర్‌సీబీకి గట్టి షాక్.. గాయంతో జట్టును వీడి స్వదేశానికి పయనమైన స్టార్ ఓపెనర్



**గాయంతో ఇంగ్లండ్‌కు తిరిగి వెళ్లిన ఆర్‌సీబీ ఓపెనర్ ఫిల్ సాల్ట్**

**చేతి వేలి గాయానికి స్కానింగ్ చేయించుకోనున్న సాల్ట్**

**ఇప్పటికే మూడు మ్యాచ్‌లకు దూరమైన ఇంగ్లండ్ బ్యాటర్**

**కోహ్లీతో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్న జాకబ్ బెథెల్**

**పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉన్న ఆర్‌సీబీకి ఇది గట్టి ఎదురుదెబ్బ**

ఐపీఎల్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి మంచి ప్రదర్శన చేస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ గాయం కారణంగా స్వదేశం ఇంగ్లండ్‌కు తిరిగి వెళ్లాడు. చేతి వేలి గాయానికి సంబంధించిన స్కానింగ్, తదుపరి వైద్య పరీక్షల నిమిత్తం అతను ఇంగ్లండ్‌కు పయనమైనట్టు తెలుస్తోంది. ఏప్రిల్ 18న ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫిల్ సాల్ట్ గాయపడ్డాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో బౌండరీ ఆపే ప్రయత్నంలో డైవ్ చేయగా, అతని ఎడమచేతి వేలికి గాయమైంది. ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో కథనం ప్రకారం, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డ్ (ఈసీబీ) సూచన మేరకే సాల్ట్ స్వదేశానికి వెళ్లాడు. ఈ గాయం కారణంగానే అతను గత మూడు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఈ సీజన్‌లో ఫిల్ సాల్ట్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఆడిన 6 ఇన్నింగ్స్‌లలో 168.33 స్ట్రైక్ రేట్‌తో 202 పరుగులు చేసి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. సాల్ట్ స్థానంలో ప్రస్తుతం విరాట్ కోహ్లీతో కలిసి మరో ఇంగ్లండ్ ఆటగాడు జాకబ్ బెథెల్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్నాడు. గాయం తీవ్రతను బట్టి సాల్ట్ తిరిగి వచ్చే అవకాశం ఉంటుందని, అప్పటివరకు అతని స్థానంలో వేరొకరిని తీసుకునే ఆలోచన ఫ్రాంచైజీకి లేదని సమాచారం. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్ తర్వాత రెండో స్థానంలో ఉన్న ఆర్‌సీబీ, తన తదుపరి మ్యాచ్‌ను లక్నో సూపర్ జెయింట్స్‌తో గురువారం ఆడనుంది.

## హార్దిక్ ఒక 'ప్లాస్టిక్ కెప్టెన్': శ్రీకాంత్

**ఐపీఎల్ లో 9వ స్థానానికి పడిపోయిన ముంబై ఇండియన్స్**

**ముంబై పరిస్థితికి పాండ్యా చెత్త కెప్టెన్సీ కారణమన్న శ్రీకాంత్**

**హార్దిక్ ను కెప్టెన్సీ నుంచి తొలగించాలని సూచన**

ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితిపై మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా హార్దిక్ పాండ్యా కెప్టెన్సీపై ఆయన సంధించిన విమర్శలు ముంబై అభిమానుల్లో చర్చకు దారితీశాయి. ఆడిన తొమ్మిది మ్యాచ్‌లలో కేవలం రెండు విజయాలతో పాయింట్ల పట్టికలో 9వ స్థానానికి పడిపోయిన ముంబై పరిస్థితికి హార్దిక్ పాండ్యా చెత్త కెప్టెన్సీయే కారణమని ఆయన మండిపడ్డారు. హార్దిక్‌ను ఒక 'ప్లాస్టిక్ కెప్టెన్'గా అభివర్ణించిన శ్రీకాంత్, మైదానంలో అతడు తీసుకుంటున్న నిర్ణయాలు జట్టును నట్టేట ముంచుతున్నాయని విమర్శించారు. కెప్టెన్సీ ఒత్తిడి కారణంగా హార్దిక్ తన సహజసిద్ధమైన ఆటను ఆడలేకపోతున్నాడని, అతడిని ఆ బాధ్యతల నుంచి తప్పిస్తేనే స్వేచ్ఛగా రాణించగలడని అభిప్రాయపడ్డారు. ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఇప్పటికైనా మేనేజ్‌మెంట్ మేల్కొని, వెంటనే రోహిత్ శర్మకు కెప్టెన్సీ పగ్గాలు అప్పగించాలని శ్రీకాంత్ సంచలన సూచన చేశారు.



# ఐపీఎల్‌లో నమ్మలేని ఘటన.. మార్క్ వుడ్‌కు ఓనర్ వింత ఆఫర్!

**ఐపీఎల్‌లో తనకో వింత అనుభవం ఎదురైందన్న మార్క్ వుడ్**

**తీవ్ర జ్వరంతో బాధపడుతున్నా మ్యాచ్ ఆడమన్న ఓనర్**

**ప్రైవేట్ ఫ్లైట్ పంపిస్తానంటూ నమ్మలేని ఆఫర్ ఇచ్చారని వెల్లడి**

**ఆరోగ్యం సహకరించకపోవడంతో ఆ ప్రతిపాదన తిరస్కరించినట్టు వెల్లడి**

**బీబీసీ పాడ్‌కాస్ట్‌లో ఈ ఆశ్చర్యకరమైన విషయాన్ని పంచుకున్న ఇంగ్లండ్ పేసర్**

ఐపీఎల్ గురించి ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ మార్క్ వుడ్ ఒక సంచలన విషయాన్ని బయటపెట్టాడు. తాను తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, ఒక ఫ్రాంచైజీ యజమాని మ్యాచ్ ఆడేందుకు తనను ప్రైవేట్ విమానంలో పంపిస్తానని ఆఫర్ చేశాడని వెల్లడించాడు. ఇటీవల బీబీసీకి చెందిన 'స్టాటజిక్ టైమౌట్' అనే పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ వుడ్ ఈ ఆశ్చర్యకరమైన అనుభవాన్ని పంచుకున్నాడు. ఒక ఐపీఎల్ సీజన్‌లో ఐదు మ్యాచ్‌ల తర్వాత తనకు తీవ్రమైన జ్వరం వచ్చిందని, కనీసం మంచం మీద నుంచి లేవలేని స్థితిలో ఉన్నానని మార్క్ వుడ్ తెలిపాడు. "ప్రతి అరగంటకు ఒకసారి డాక్టర్ నా గదికి వచ్చి ఆరోగ్యాన్ని పర్యవేక్షించేవారు. ఆ సమయంలో ఫ్రాంచైజీ యజమాని ఫోన్ చేసి 'ఎలా ఉంది? ఆడేందుకు సిద్ధంగా ఉన్నావా?' అని అడిగారు. నేను ఏమీ తినలేదని, తాగలేదని, మంచం మీద నుంచి లేవలేకపోతున్నానని చెప్పాను. దానికి ఆయన, 'మరో డాక్టర్‌ను పిలిపిద్దాం, అన్నీ చూసుకుందాం' అన్నారు" అని వుడ్ వివరించాడు. ఆ మరుసటి రోజు యజమాని మళ్లీ ఫోన్ చేసి, "నేను ఒక ప్రైవేట్ విమానం పంపిస్తాను. నువ్వు అందులో వచ్చి మ్యాచ్ ఆడు. ఆ తర్వాత వెంటనే అదే విమానంలో నిన్ను తిరిగి నీ బెడ్ దగ్గరికి పంపిస్తాను" అని చెప్పినట్టు వుడ్ వెల్లడించాడు. ఆ ప్రతిపాదనకు తాను కూడా కాసేపు టెంప్ట్ అయ్యానని, తన తండ్రితో కూడా చర్చించానని, కానీ చివరికి ఆరోగ్యం దృష్ట్యా ఆ ఆఫర్‌ను తిరస్కరించానని చెప్పాడు. అయితే, ఆ ఫ్రాంచైజీ యజమాని ఎవరనే విషయాన్ని మాత్రం వుడ్ బయటపెట్టలేదు. మార్క్ వుడ్ తన ఐపీఎల్ కెరీర్‌లో 2018లో చెన్నై సూపర్ కింగ్స్, 2023లో లక్నో సూపర్ జెయింట్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. లక్నో తరపున కేవలం 4 మ్యాచ్‌లలోనే 11 వికెట్లు పడగొట్టి అద్భుత ప్రదర్శన చేశాడు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## తమిళనాట విజయ్ పొలిటికల్ ఎంట్రీ అదుర్స్.. అభినందనలు తెలిపిన నాని, సాయి తేజ్, శర్వానంద్




తమిళ సినీ నటుడు, 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ అధినేత విజయ్ రాజకీయాల్లోనూ హీరోగా నిలుస్తున్నారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పార్టీ ఊహించని రీతిలో ప్రభంజనం సృష్టిస్తోంది. మొత్తం 234 స్థానాలున్న తమిళనాట, టీవీకే పార్టీ ఏకంగా 110 నియోజకవర్గాల్లో ఆధిక్యంలో దూసుకుపోతోంది. దీంతో విజయ్ తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైంది. ఈ చారిత్రక విజయంపై టాలీవుడ్ హీరోలు నాని, సాయి ధరమ్ తేజ్, శర్వానంద్ సహా పలువురు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు.

మొదట సందేహించారు.. ఇప్పుడు కిరీటం పెట్టారు!

విజయ్ విజయంపై హీరో నాని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆసక్తికరంగా స్పందించారు. "అభినందనలు విజయ్ సర్. మొదట సందేహించారు. ఇప్పుడు కిరీటం పెట్టారు. ఇది మా ఇంట్లో జరిగింది. ఇప్పుడు పక్కింట్లోనూ జరుగుతోంది. అండర్‌డాగ్ గెలవడం ఎప్పుడూ సినిమా లాంటిదే (లేదా రాజకీయమా అనాలా?). తమిళనాడు ప్రజలు తమ నిర్ణయాన్ని స్పష్టం చేశారు. వారికి మంచి జరగాలని ఆశిస్తున్నాను" అని పోస్ట్ చేశారు.

విజిల్ పోడు.. విజయ్ అన్నా!

మెగా హీరో సాయి దుర్గా తేజ్ కూడా విజయ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. "విజిల్ పోడు..! విజయ్ అన్నా, ఇది మీ ఉద్దేశాన్ని, అద్భుతమైన పనిని చాటిచెప్పే గొప్ప విజయం. ఒక నటుడు, చెప్పాలంటే ఒక దేవుడు... ప్రజాభిమానంతో అందరినీ తప్పు అని నిరూపిస్తే ఆ కిక్కే వేరు. ముఖ్యంగా దక్షిణాదిలో ఇది సాధారణమే. తమిళనాడు ప్రజలు భారీ సంఖ్యలో తీర్పు ఇచ్చారు. అందరూ ఎదురుచూస్తున్న మార్పును మీరు తీసుకురావాలని కోరుకుంటున్నాను. ఈ ఘన విజయానికి హృదయపూర్వక అభినందనలు" అంటూ తన ఆనందాన్ని పంచుకున్నారు.

నేను ముందే చెప్పాను..

మరో టాలీవుడ్ హీరో శర్వానంద్ సైతం విజయ్‌ను అభినందిస్తూ పోస్ట్ పెట్టారు. "నేను ముందే చెప్పాను. కొన్ని ప్రయాణాలు అంతకంటే గొప్ప వాటి కోసమే జరుగుతాయి. ఈ కీలకమైన ఘట్టంలో విజయ్ సర్‌కు నా అభినందనలు. సినిమా నుంచి నాయకత్వం వరకు, మీరు కోట్లాది మంది నమ్మకాన్ని గెలుచుకున్నారు. ముందున్న ప్రయాణానికి మీకు మరింత శక్తి చేకూరాలని ఆశిస్తున్నాను" అని తన పోస్టులో పేర్కొన్నారు. సినీ రంగం నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్, తొలి ప్రయత్నంలోనే అసాధారణ విజయంవైపు అడుగులు వేస్తుండటం పట్ల సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## త్రిషకు బర్త్‌డే విషెస్ తెలిపిన సమంత

"నువ్వో అద్భుత శక్తి" అంటూ త్రిషకు సమంత పుట్టినరోజు శుభాకాంక్షలు

పుట్టినరోజు సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న త్రిష

'విశ్వంభర' చిత్రం నుంచి త్రిష 'అవని' ఫస్ట్ లుక్ విడుదల

దక్షిణాది స్టార్ హీరోయిన్ త్రిష సోమవారం తన పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆమెకు తోటి నటీనటులు, అభిమానుల నుంచి సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రముఖ నటి సమంత రూత్ ప్రభు.. త్రిషను 'అద్భుత శక్తి' అంటూ ప్రశంసిస్తూ ప్రత్యేకంగా విషెస్ తెలిపారు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో, "హ్యాపీ బర్త్‌డే త్రిష. నువ్వు ఎదుగుతున్న తీరు, నిలబడుతున్న విధానం చూస్తుంటే అద్భుతంగా ఉంది. ఎప్పటికప్పుడు శక్తి పుంజుకుంటూ ఓ అద్భుత శక్తిగా నిలుస్తున్నావు" అని సమంత పేర్కొన్నారు.మరోవైపు, త్రిష తన పుట్టినరోజును పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఇదే సమయంలో ఆమె నటిస్తున్న మెగాస్టార్ చిరంజీవి 'విశ్వంభర' చిత్రం నుంచి చిత్ర యూనిట్ ఆమెకు బర్త్ డే గిఫ్ట్ ఇచ్చింది. ఈ సినిమాలోని ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న యూవీ క్రియేషన్స్, తమ ఎక్స్ ఖాతాలో పోస్టర్‌ను విడుదల చేస్తూ, "టీమ్ విశ్వంభర తరఫున అందమైన త్రిషకు పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈ చిత్రంలో ఆమె పోషిస్తున్న 'అవని' పాత్ర ఎంతో ఆకర్షణీయంగా, ప్రకాశవంతంగా ఉంటుంది" అని పేర్కొంది.'బింబిసార' చిత్రంతో సంచలన విజయం సాధించిన దర్శకుడు వశిష్టకు 'విశ్వంభర' ఒక డ్రీమ్ ప్రాజెక్ట్. ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా, ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. చోటా కె నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఏఎస్ ప్రకాశ్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో, నాణ్యతలో ఏమాత్రం రాజీ పడకుండా నిర్మిస్తున్నారు. పురాణం, భావోద్వేగాలు, అద్భుతమైన విజువల్స్ కలబోతగా ఈ సినిమా ఉండనుంది.





## మద్యం అలవాటుపై జాన్వీ వ్యాఖ్యల వక్రీకరణ: మీడియా సంస్థలపై నటి టీమ్ ఫైర్!

జాన్వీకి మద్యం అలవాటు ఉందనే విధంగా కథనాలు

మద్యంపై అవగాహన కల్పించేందుకే జాన్వి ఆ కార్యక్రమంలో భాగస్వామి అయిందన్న టీమ్

అవాస్తవాలను ప్రచారం చేయవద్దని హితవు

యువ నటి జాన్వీ కపూర్ ఇటీవల ఒక పాడ్‌క్యాస్ట్ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం గురించి పంచుకున్న విషయాలను కొన్ని మీడియా సంస్థలు తప్పుగా వక్రీకరించడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం వ్యసనంపై అవగాహన కల్పించే 'ఆఫ్ ది రాక్స్', 'అమహా' సంస్థలు నిర్వహించిన కార్యక్రమంలో జాన్వీ పాల్గొని, జీవితంలోని ఒడిదుడుకులపై మాట్లాడారు. అయితే, ఆమె మాటలను సందర్భం లేకుండా ప్రచారం చేస్తూ జాన్వీకి మద్యం అలవాటు ఉందనే అర్థం వచ్చేలా కథనాలు రాయడంపై ఆమె వ్యక్తిగత టీమ్ స్పందించింది. ఆయా కథనాలు తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, జాన్వీ కేవలం అవగాహన కోసమే ఆ కార్యక్రమంలో భాగమయ్యారని సదరు పాడ్‌క్యాస్ట్ సంస్థలు కూడా స్పష్టం చేశాయని టీమ్ వెల్లడించింది. తన అనుభవాల వెనక ఉన్న అసలు ఉద్దేశాన్ని పక్కన పెట్టి అవాస్తవాలను వైరల్ చేయడం బాధాకరమని పేర్కొంది. సదరు పాడ్‌క్యాస్ట్ సంస్థలు విడుదల చేసిన నోట్‌ను జాన్వీ తన సోషల్ మీడియాలో షేర్ చేశారు. "వాస్తవాలు తెలుసుకోండి.. అవాస్తవాలను ప్రచారం చేయకండి" అంటూ ఆమె ఘాటుగా సమాధానమిచ్చారు. ప్రస్తుతం జాన్వీ తెలుగులో 'పెద్ది' సినిమాలో నటిస్తూ బిజీగా ఉన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com